# అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న మహిళలు

## - ‘వరల్ట్ కాంగ్రెస్ ఆన్ ఉమెన్’ కార్యక్రమంలో కిరణ్‌బేడి - గవర్నర్‌తో భేటీ అయిన పాండిచ్చేరి గవర్నర్

**బెంగళూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)**: పాండిచ్చేరి గవర్నర్ కిరణబేడి ఆదివారం నగరానికి విచ్చేశారు. రాజ్‌భవన్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా కర్ణాటక గవర్నర్ వాజుభాయ్‌వాలాతో చర్చలు జరిపారు. అంతకుముందు ఆమె టాటా ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ‘వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఉమెన్’ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ మహిళలు అన్ని రంగాలలోనూ తమ సత్తాను అద్భుతంగా చాటుకుంటున్నారని ప్రశంసించారు. వివిధ రంగాలలో గణనీయ సేవలందిస్తున్న మహిళా సాధకులను వేదికపై ఘనంగా సన్మానించారు. గుణశీల ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ డా.రాజేశ్వరి, క్రైస్ట్ డీమ్డ్ యూనివర్శిటీ సైకాలజీ విభాగం ప్రొ.అనురాధ సత్యశీలన్, హైదరాబాద్‌లోని ఆచార్య ఎన్.జి.రంగా యూనివర్శిటీ మాజీ డీన్ డా.విజయ ఖాదర్, ఎన్ఎంకెఆర్‌వి కళాశాల హెచ్ఓడీ డా.ఎస్.పి.శ్రీమతి, నందా ప్రాజెక్ట్స్ సీఈఓ సునందా భాగి, అస్సాంకు చెందిన తేజ్‌పూర్ వీసీ ప్రొ.మధురిమ గోసామి పలు అంశాలపై కీలక ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో మైసూరు రాజమాత ప్రమోదాదేవి ఒడయార్, బయోకాన్ చైర్మన్ కిరణ్‌మజుందార్‌షా, ప్రముఖ డాక్టర్ కామినీరావు, ఐజీపీ డా.సౌమ్యమిత్ర, రాష్ట్ర అదనపు ముఖ్య కార్యదర్శి డా.కల్పజా గోపాలన్, వరల్డ్ మహిళా కార్యదర్శి డా.పద్మినీ ప్రసాద్ పాల్గొన్నారు.





మహిళాసాధకులకు పురస్కారాలు అందజేస్తున్న పాండిచ్చేరి గవర్నర్ కిరణ్‌బేడి , గవర్నర్ వాజుభాయ్‌వాలాతో భేటీ ఇలా..